క్లుప్తంగా

ఘనంగా సిద్ధోగం వేడుకలు



బోనాలతో వెళ్తున్న మహిళలు, గౌడ కులస్తులు

వేములవాడరూరల్: వేములవాడ మున్సిపల్ ప రిధిలోని కోనాయపల్లిలో గౌడ కులస్తులు ఎల్లమ్మకు బుధవారం సిద్ధోగం వేడుకలు జరిపారు. ఇంటికో బోనంతో డప్పుచప్పుళ్ల మ ధ్య ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొని గౌడ కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్ గడ్డమీది లావణ్య, బీజేపీ నాయకులు శ్రీనివాస్, కులస్తులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటర్ల జాబితాకు సహకరించండి



రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఆర్డీవో రమేశ్

సిరిసిల్ల: తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలని, 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్ల నమోదుకు ఫారం-6 అందించాలని సిరిసిల్ల ఆర్డీవో ఎల్.రమేశ్ కోరారు. ఆర్డీవో ఆఫీస్‌లో బుధవారం సాయంత్రం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. చనిపోయిన ఓటర్ల పేర్లు తొలగించాలని, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో తప్పులు లేని ఓటర్ల జాబితాను తయారు చేస్తామని, ఏమైనా తప్పు లుంటే గుర్తించి చెప్పాలని ఆర్డీవో కోరారు. సమావేశంలో సిరిసిల్ల తహసీల్దార్ షరీఫ్ మొహియొద్దీన్, రాజకీయ పార్టీల నాయకులు గజభీంకార్ రాజన్న, మధుకర్, అనిల్‌కుమార్, బి.సంతప్, ఎండీ అహిమాద్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు

ఎల్లారెడ్డిపేట: మండల రజకసంఘం, గౌడసంఘం భవన నిర్మాణాలకు ఎంపీ బండి సంజయ్‌కుమార్ తన నిధుల నుంచి రూ.6 లక్షలు మంజూరు చేసినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి అన్నారు. ఎంపీ కార్యాలయంలో బుధవారం ప్రొసీడింగ్స్‌ను నాయకులు అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. రానున్నరోజుల్లో మరిన్ని నిధులతో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. మండల రజక సంఘం అధ్యక్షుడు కంచర్ల పర్శరాములు, గౌడసంఘం అధ్యక్షుడు కార్తీక్‌గౌడ్, నాయకులు నర్సింలు, శరవింద్, రమేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక హమాలీలకే పని కల్పించాలి

బోయినపల్లి: ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆయా గ్రామాల్లో ఉన్న స్థానిక హమాలీలకే పని కల్పించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కొదురుపాకలో మాట్లాడారు. గతంలో కొనుగోలు కేంద్రాల్లో బిహార్ వలస కార్మికలకు పని కల్పించి స్థానిక హమాలీల పొట్ట కొట్టారని ఆరోపించారు. హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మిల సమస్యలు పరిష్కరించాలన్నారు. హమాలీ సంఘం అధ్యక్షుడు కుదుదుల అంజయ్య, సాగ రాజు, మహేందర్, దేవయ్య, తదితరులు ఉన్నారు.

అనారోగ్యం, కుటుంబ కలహాలతోనే ఆత్మహత్య

సిరిసిల్ల: సిరిసిల్ల బీవైనగర్‌కు చెందిన తడుక శ్రీనివాస్ ఆత్మహత్యకు అనారోగ్యం, కుటుంబ కలహాలు కారణమని చేనేత, జౌళిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మిట్టకోల సాగర్ బుధవారం తెలిపారు. ఆయన భార్యతో గొడవపడి ఐదేళ్లుగా దూరంగా ఉంటున్నారని, అనారోగ్య కారణాలతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. నేతన్న చేయూత పథకంలో శ్రీనివాస్ చేరలేదని వివరించారు.

కమీషన్ పెంచండి

సిరిసిల్లటౌన్: బీడీ టేకేదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం నిజామాబాద్‌లోని తెలంగాణ బీడీ మ్యాన్‌ఫ్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. టేకేదారులకు వెయ్యి బీడీలకు ఇప్పుడు ఇస్తున్న దానికన్నా రూ.30 అధికంగా ఇవ్వాలని, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. శ్రీరాముల దశరథం, చిలుక నారాయణ, పాషా పాల్గొన్నారు.

చందుర్తి సీఐగా వెంకటేశ్వర్లు

చందుర్తి: చందుర్తి సీఐగా వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక్కడ సీఐగా పని చేస్తున్న కిరణ్‌కుమార్ మల్టీజోన్‌కు వెళ్లగా, ఆయన స్థానంలో జగిత్యాల జిల్లాలో డీఎస్‌బీలో సీఐగా పని చేస్తున్న వెంకటేశ్వర్లు ఇక్కడికి బదిలీ అయ్యారు.

అలంకారప్రాయంగానే..



శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ హాస్టల్ భవనం



నిరుపయోగంగా ఉర్దూ మీడియం పాఠశాల భవనం

- నిరుపయోగంగా మూడు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహం
- కేజీ టు పీజీ విద్యాసంస్థల ప్రాంగణంలోకి ఇతర పాఠశాలల విద్యార్థులు
- వినియోగంలోకి తేవాలని విజ్ఞప్తి

గంభీరావుపేట: ఎన్నో ఏళ్లుగా విద్యార్థులకు ఉపయోగపడిన ప్రభుత్వ భవనాలు ప్రస్తుతం నిరుపయోగంగా, అలంకారప్రాయంగా మారాయి. దీంతో అవి శిథిలావస్థకు చేరుతున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి రూ.లక్షలాది వ్యయంతో నిర్మించిన నిర్మాణాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

- మండలకేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహానికి పక్కా భవనం ఉంది. అప్పట్లో వసతిగృహం మూసేశారు. తర్వాత ఆ భవనాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేటాయించారు. కొన్నేళ్లు కళాశాల కొనసాగింది. ప్రస్తుతం డిగ్రీ కళాశాల కేజీ టు పీజీ విద్యాసంస్థలో భాగంగా అధునాతన భవనంలోకి మారింది. దీంతో హాస్టల్ భవనం నాలుగైదేళ్లుగా నిరుపయోగంగానే ఉంటోంది. కేజీ టు పీజీ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థుల సౌకర్యార్థం ఈ భవనంలో బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది.
- మండలకేంద్రంలోని జెడ్పీ ఉర్దూ మీడియం ఉన్నత, ప్రాథమిక పాఠశాలల భవనాలు అలంకారప్రాయంగానే మారాయి. ఆయా పాఠశాలలు ఇటీవల కేజీ టు పీజీ విద్యా సంస్థల ప్రాంగణంలోని కొత్త భవనాల్లోకి మారాయి. దీంతో పాత పాఠశాలల భవనాలు నిరుపయోగంగా మారాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. గోరింటాలలో జెడ్పీ ఉన్నత పాఠశాల భవనం ఖాళీగా ఉండటంతో పాఠశాల ఆవరణలో నర్సరీ నిర్వహిస్తున్నారు. తరగతి గదుల వాడకం లేకపోవడంతో శిథిలావస్థకు చేరుతోంది. ఊరికి దూరంగా పాఠశాల ఉండటంతో విద్యార్థుల సంఖ్య తగ్గి మూతపడింది. గ్రామస్తుల సమష్టి కృషితో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తిరిగి ఉన్నత పాఠశాలను పునఃప్రారంభించారు. అక్కడే హైస్కూల్ కొనసాగుతోంది. దీంతో పాత బడి పాడుబడుతోంది.

భవనాలను కాపాడాలి



ఎన్నో ఏళ్లుగా విద్యార్థులకు సౌకర్యంగా ఉన్న పాత భవనాలకు మరమ్మతు పనులు చేసి ఇతర అవసరాల కోసం వినియోగంలోకి తేవాలి. ఈ భవనాలు నిర్మించి 20 ఏళ్లు కూడా కావట్లేదు. ప్రజావసరాల కోసం వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారులు చొరవ చూపాలి.

– దోసల చంద్రం, గంభీరావుపేట

బీసీహాస్టల్ ఏర్పాటు చేయాలి



గంభీరావుపేటలో మూతపడిన బీసీహాస్టల్ పాత భవనంలో తిరిగి హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి. కేజీ టు పీజీ విద్యా సంస్థలకు దూర ప్రాంతాల నుంచి విద్యార్థులు వస్తున్నారు. హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఉదయం, సాయంత్రం ఇబ్బంది పడాల్సి వస్తోంది.

– కల్యాణ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు

ఆలయాల అభివృద్ధికి సహకారం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్, నాయకులు

చందుర్తి(వేములవాడ): వేములవాడ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందజేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కిష్టంపేట గ్రామంలో పెద్దమ్మ ఆలయం నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ప్రజాపాలన మొదలైందని, ప్రజల ఆదరణను చూసి జీర్ణించుకోలేక బీఆర్ఎస్ పార్టీలోని కేసీఆర్ కుటుంబ సభ్యులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగం కుమార్, మాజీ జెడ్పీటీసీ పొద్దుపొడుపు లింగారెడ్డి, సనుగుల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొముర‌య్య, నాయకులు అంబిరి నరేశ్, ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి



ముస్తాబాద్: నృత్యం చేస్తున్న విద్యార్థినులు



తంగళ్లపల్లి: మాట్లాడుతున్న ఎస్సై రాజు గౌడ్

ముస్తాబాద్: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయుడు రవీందర్ అన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి(సిరిసిల్ల): విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఇల్లంతకుంట ఎస్సై రాజు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి హాజరై మాట్లాడారు.

కోనరావుపేట: మండలంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి 10 జీపీఏ సాధించాలని కోరారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కరస్పాండెంట్ లతీఫ్ మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం. శరత్‌కుమార్, డైరెక్టర్లు నయిమా, అషు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న ఆది శ్రీనివాస్, నాయకులు



మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే సత్యం

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలం నారాయణపూర్‌లోని శ్రీరేణుకా ఎల్లమ్మ సిద్ధోగ వేడుకల్లో భాగంగా బుధవారం అమ్మవారిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సీఎం పీఆర్వో బొల్లం శ్రీనివాస్ ఇంటికి వచ్చిన ఆయనను కలిసిన అనంతరం ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. కోరుట్లపేటకు చెందిన సత్యం ఎమ్మెల్యేగా గెలుపొంది తొలిసారిగా నారాయణపూర్‌కు రావడంతో పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అమ్మవారిని దర్శించుకున్నారు. సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్‌చేశారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, నాయకులు కనిమేని చక్రధర్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, బొల్లం రాధాకృష్ణగౌడ్, బుగ్గ కృష్ణమూర్తి తదితరులున్నారు.

ఆది శ్రీనివాస్ పూజలు..

సిద్ధోగ వేడుకల్లో భాగంగా ఎల్లమ్మ తల్లిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గౌస్, గిరిధర్ రెడ్డి, మహేందర్, బాబు, శ్రీనివాస్ రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, రాములు తదితరులున్నారు.

మల్లన్నసాగర్ ప్రాజెక్టు సందర్శన

ఎల్లారెడ్డిపేట: సింగసముద్రం కనెక్టింగ్ కాలువల చైర్మన్ ఒగ్గు బాలరాజుయాదవ్ బుధవారం సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం మల్లన్నసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగసముద్రం నీటిమట్టం 15 ఫీట్ల వరకు మాత్రమే ఉందని, వరిపంటలు పొట్ట దశలో ఉండగా.. నీరులేక పంటలు పండే అవకాశం లేదన్నారు. ఎల్లారెడ్డిపేట, బొప్పాపూర్, కోరుట్లపేట, సర్వాయిపల్లె, నారాయణపూర్ ఆయకట్టులో పంటలు పూర్తిగా ఎండిపోయే అవకాశముందన్నారు. ఆయన వెంట జీడీ రాజుయాదవ్, అందే శేఖర్, రాజు తదితరులు ఉన్నారు.

కులసంఘ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు



నిధుల మంజూరుపత్రం అందిస్తున్న నాయకులు

గంభీరావుపేట: మండలంలోని పది కులసంఘాల భవన నిర్మాణాలకు సంఘానికి రూ. 3లక్షల చొప్పున రూ. 30లక్షల ఎంపీ నిధులు మంజూరయ్యాయి. మంజూరు ఉత్తర్వులను బీజేపీ నాయకులు బుధవారం సంఘం ప్రతినిధులకు అందించారు. బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు గంట అశోక్, రాష్ట్ర నాయకులు కొక్కు దేవేందర్ యాదవ్, రమేశ్, శ్రవణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ముస్తాబాద్: మండలంలో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తోందని మండల శాఖ అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, జెడ్పీటీసీ గుండం నర్సయ్య అన్నారు. మండలంలోని పోతుగల్, తెర్లుమద్ది గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు బుధవారం భూమిపూజ చేశారు. ప్రత్యేక నిధుల ద్వారా సిరిసిల్ల నియోజకవర్గంలో అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. ఎంపీటీసీ శ్రీనివాస్, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, కిషన్‌రావు, రాజు, అంజన్‌రావు, తలారి నర్సింలు, అనమేని రాజు, చంద్రమౌళి, అంజనేయులు, కిరణ్, రాజయ్య, చంద్రం, రాజు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

బోయినపల్లి(చొప్పదండి): పాడి రైతులు పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కొమురయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మర్లపేట గ్రామంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్‌తో కలిసి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం ప్రారంభించారు. ఈసందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ, సీజన్లవారీగా పశువులకు టీకాలు వేయించి ఆరోగ్య రక్షణకు తోడ్పడాలని కోరారు. శిబిరంలో 180 పశువులకు టీకాలు వేసినట్లు బోయినపల్లి పశువైద్యాధికారి రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, లెంకల సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పుస్తెమట్టెల వితరణ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన గంట దేవయ్య పుష్ప దంపతుల కూతురు సౌందర్య వివాహానికి మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి బుధవారం పుస్తెమట్టెలు అందించారు. వెంకట్ రెడ్డి తల్లిదండ్రులు లక్ష్మీ మల్లారెడ్డిల జ్ఞాపకార్థం ఇప్పటి వరకు 1037 మంది జంటలకు పుస్తెమట్టెలు అందజేశారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కోనరావుపేట: మండలంలోని వెంకట్రావుపేట, కొండాపూర్, మరిమడ్ల, కొలనూర్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, సింగిల్ విండో చైర్మన్ బండనర్సయ్య తెలిపారు. మరిమడ్లలో నూతనంగా నిర్మించిన సింగిల్‌విండో గోదాం ప్రారంభోత్సవం, పలు కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన మండల రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు గన్న మల్లారెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. మల్లారెడ్డి మాట్లాడుతూ పదేళ్లుగా పార్టీలో పనిచేసినా తనకు ఎలాంటి గుర్తింపు లేదన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

కోనరావుపేట: సీఎం రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తంచేస్తున్నట్లు డీసీసీ ఉపాధ్యక్షుడు గంగాధర్ అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని ఫాజుల్‌నగర్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువైద్యాధికారి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కవిత, బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతి, రైతులు సిబ్బంది మాధవి, రజిత, రాజేందర్, శ్రీనివాస్, రాంరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా శోభాయాత్ర

రుద్రంగి: మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా బుధవారం అయ్యప్ప శోభా యాత్ర నిర్వహించారు. ఆలయ కమిటీ, అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో గ్రామంలో శోభాయాత్ర సాగింది. ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

కోనరావుపేట: మండలకేంద్రానికి చెందిన రొడ్డ సత్తవ్వ (26) అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. కోనరావుపేటలోని వికలాంగుల పునరావాస కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తున్న సత్తవ్వ కొద్దిరోజులుగా విధులకు హాజరుకావడంలేదు. ఈనెల 10 నుంచి కనబడటం లేదని తండ్రి దుర్గయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

భూమిపూజ

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని నూకలమర్రి జెడ్పీ ఉన్నత పాఠశాలకు మరుగుదొడ్లు, ప్రహరీ మరమ్మతుల కోసం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రూ. 4లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో బుధవారం కాంగ్రెస్ నాయకులు పనులు ప్రారంభించారు. రాములు, వకుళాభరణం శ్రీనివాస్, పర్శరాములు, మల్లయ్యగౌడ్, దేవయ్య, నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు సదానందం తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన ఎస్సై



రక్తదానం చేస్తున్న ఎస్సై సుధాకర్

తంగళ్లపల్లి(సిరిసిల్ల): తంగళ్లపల్లి ఎస్సై దాస సుధాకర్ బుధవారం తన పెళ్లిరోజు సందర్భంగా రక్తదానం చేయడంతోపాటు వృద్ధాశ్రమంలో ఫ్రిడ్జ్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్సైని అభినందిస్తూ శుభాకాంక్షలు

ఓటుహక్కును వినియోగించుకోవాలి

వేములవాడఅర్బన్: ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులు అవగహన ర్యాలీ నిర్వహించారు. వేములవాడ మున్సిపల్ పరిధి నిర్మల పాఠశాలలోని విద్యార్థులు నాంపల్లిలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతన్న ఎంపీపీ వేణుగోపాల్

బోయినపల్లి: మండలంలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధదవారం ఎంపీపీ కార్యాలయంలో బోయినపల్లి, విలాసాగర్ పరీక్షా కేంద్రాల ప్రధానోపాధ్యాయులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. రెండుకేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఎంపీడీవో బీమా జయశీల, ఆయా హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, నాయకులు లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



వేములవాడ: సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



ముస్తాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వేములవాడ: సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుకు అంగీకారం తెలపడంతో శ్రీరాజరాజేశ్వర మున్నూరుకాపు నిత్యాన్నసత్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్‌ల చిత్రపటాలకు బుధవారం జిల్లా మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యదర్శి కూరగాయల కొమురయ్య ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. పలువురు మున్నూరుకాపు సంఘం నాయకులు మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా వారికి విద్య, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన బింగి మహేశ్‌ను మున్నూరుకాపు సంఘం నాయకులు సన్మానించారు. నాయకులు నామాల పోచెట్టి, బొందిల మహేశ్, నూగురి మహేశ్, తోట రాజు, రాజు, ఎర్రం రాజు, కొండ కనకయ్య, సగ్గు దేవరాజు, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ నగర్‌లో..

వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్‌లో పద్మశాలీ కులస్తులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.

వేములవాడఅర్బన్: ముదిరాజ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వేములవాడ ప్రాంత ముదిరాజ్‌ల తరఫున ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కార్పొరేషన్ పదవులను జిల్లాలో ముదిరాజ్‌లకు ప్రత్యేక చొరవ చూపి పదవులు ఇవ్వాలని కోరారు. ముదిరాజ్‌లు బొజ్జ కనుకయ్య, రేగుల మల్లికార్జున్, చొక్కల రాము, రామచంద్రం, దేవన్న, రేగుల రాజేశం, శంకర్, ప్రభాకర్ తదితరులు ఉన్నార

ముస్తాబాద్: పదహారు సామాజికవర్గాల కార్పొరేషన్ల ఏర్పాటుపై హర్షం వ్యక్తంచేస్తూ రాజీవ్ చౌక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రెడ్డిసంఘం, ఆర్యవైశ్య సంఘం, ముదిరాజ్, మున్నూరుకాపు, పద్మశాలీ సంఘాలు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, రెడ్డిసంఘం మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పుట్నాల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దేవిరెడ్డి, కార్తీక్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, పాల్గొన్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఫిషరీష్ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయికుమార్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దేశవేని ధర్మేందర్ మాట్లాడారు. కార్యవర్గ సభ్యులు ద్యావల రవి, సిరికొండ రవి, చిట్టపురం రాజారాం, సభ్యులు, పాల్గొన్నారు.

కోనరావుపేట: ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుపై సీఎం రేవంత్‌రెడ్డికి మండల ముదిరాజ్ సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అన్నబోయిన సురేశ్‌కుమార్, దేవరాజ్, సత్యం మాట్లాడారు.

చందుర్తి : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మండలరెడ్డి సంఘం నాయకులు క్షీరాభిషేకం చేశారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు లింగారెడ్డి, సనుగుల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బానాల రవీందర్‌రెడ్డి, నాయకులు పూడూరి జీవన్‌రెడ్డి, బానాల లక్ష్మారెడ్డి, అంచా శ్రీహరిరెడ్డి, సంతుపూరి బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తూతూమంత్రంగా ఉపాధిహామీ సామాజిక తనిఖీ

- రూ. 23వేల రికవరీకి అధికారుల ఆదేశాలు

గంభీరావుపేట: మండలంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక బుధవారం తూతూమంత్రంగా సాగింది. మండలంలో ఏప్రిల్1, 2022 నుంచి మార్చి 31, 2023 వరకు సుమారు రూ. 5కోట్ల 19లక్షలతో ఈజీఎస్‌లో జరిగిన పనులపై ఈజీఎస్ తనిఖీ బృందాలు గ్రామాలవారీగా తనిఖీ నిర్వహించాయి. వీటిలో పంచాయతీరాజ్ విభాగం అధికారులు సుమారు రూ. 2కోట్ల నిధులకు సంబంధించిన రికార్డులు అందించకపోవడంతో తనిఖీ నిర్వహించలేదు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజావేదికలో ఉన్నతాధికారులు ఈ జీఎస్ సిబ్బంది, ఉద్యోగుల నుంచి రూ. 23 వేల రికవరీకి ఆదేశాలు జారీచేశారు. డీఆర్డీవో శేషాద్రి, విజిలెన్స్ అధికారి రాంచందర్‌రావు, ఎస్ఆర్‌పీ సాంబశివచారి, క్యూసీ నవీన్, ఎంపీపీ కరుణ, జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో అరుణ, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.